

పల్లా సమక్షంలో బీఆర్ఎస్ చేరిన సీపీఎం, కాంగ్రెస్, బీజేపీ నాయకులు

# 'పల్లా' సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

కొమురవెల్లి, నవంబర్ 11 : కొమురవెల్లి మండలంలో బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్ తగిలింది. సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ తలారి కీర్తనాకిషన్, సర్పంచ్ బొడిగం పద్మాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి పల్లా గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారు నక్క నరేశ్‌రెడ్డి, బాలచంద్రం, చందు, నరేశ్, పాశికంటి శ్రీను, చుంచు బాలు, చుంచు నాగుతోపాటు 100 మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ సర్పంచ్ రాణి, రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ యాదయ్య, యూత్ అధ్యక్షుడు రాజు, వంశీ, ప్రదీప్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

దుబ్బాక టౌన్, నవంబర్ 11 : దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ యాదగిరి ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని 14వ వార్డులో డబుల్ బెడ్‌రూం కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో యాదగిరి పాల్గొని మాట్లాడుతూ దుబ్బాక మూడేండ్లుగా అభివృద్ధిలో వెనకబడిందన్నారు. మరోసారి ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ఓటు వేస్తే గోసపడతామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మ భాస్కర్, చందు, ప్రభాకర్, శ్యామ్, శివ, పల్నాటి రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు

# బీజేపీ నాయకుడిపై ఫిర్యాదు

దుబ్బాక, నవంబర్ 11 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని అవమానపరుస్తూ బీజేపీ నాయకులు సోషల్ మీడియాలో పెట్టిన వీడియో క్లిప్‌లపై బీఆర్ఎస్ నాయకులు స్పందిస్తూ శుక్రవారం రాత్రి దుబ్బాక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి ఖండించకుండా ఎమ్మెల్యే రఘునందన్‌రావు తన అనుచరులతో సోషల్ మీడియాలో అవమానకరంగా పెట్టిన వీడియో క్లిప్‌లపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబ్బాకకు చెందిన బీజేపీ నాయకుడు మచ్చ శ్రీనివాస్ వాట్సాప్, ఫేస్‌బుక్‌లో ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి జరిగిన శస్త్ర చికిత్సపై అవహేళన చేస్తూ పెట్టిన వీడియో క్లిప్ ఆధారాలతో బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ మున్నూరు కృష్ణను కోరారు. ఫిర్యాదు చేసినవారిలో కౌన్సిలర్లు ఆస యాదగిరి, స్వామి, బీఆర్ఎస్ నాయకులు రాజమౌళి, ఎల్లారెడ్డి, రాజు, మహిపాల్‌రెడ్డి, కృష్ణ, నరేశ్ ఉన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు

# రాజకీయ భిక్ష పెట్టింది బీఆర్ఎస్సే

బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు మహేశ్‌రెడ్డి



రఘునందన్‌రావు సోదరుడు శ్రీధర్‌రావు చేసిన ఫోన్ కాల్ వివరాలు చూపిస్తున్న మహేశ్‌రెడ్డి

దుబ్బాక, నవంబర్ 11 : దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు రాజకీయ భిక్ష పెట్టింది బీఆర్ఎస్ అని, పదవుల కోసం, పైసల కోసం పార్టీలు మారే చరిత్ర ఆయనదని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తీపిరెడ్డి మహేశ్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం దుబ్బాకలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ మా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు బీఆర్ఎస్‌ను విడిచిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఊసరవెల్లి రాజకీయాలకు మారుపేరుగా మారాడని మండిపడ్డారు. మూడు రోజుల కిందట రఘునందన్‌రావు తన సోదరుడు శ్రీధర్‌రావుతో నాకు ఫోన్ చేయించాడని, ఆ ఫోన్ కాల్ ఆధారాలను మహేశ్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. తమలాంటి ఉద్యమకారులకు రఘునందన్‌రావు వెలకట్టలేడంటూ ఆయన సోదరుడికి సమాధానమిచ్చినట్లు తెలిపారు. రఘునందన్‌రావు దిగజారుడు, చిల్లర రాజకీయాలకు పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. నియోజకవర్గంలో రఘునందన్‌రావు తన క్రిమినల్ బుద్ధితో విద్వేష రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తన రాజకీయ జీవితం గులాబీ నీడలోనే కొనసాగుతుందన్నారు. కన్న తల్లిలాంటి బీఆర్ఎస్‌కు ఎవరైనా అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన నాయకులు చెక్కపల్లి నరేశ్, మల్లుగారి దినేశ్‌రెడ్డి, గుండెల్లి భరత్‌రెడ్డి, దేవుని రమణ, గన్నె నిఖిల్‌రెడ్డి, పర్స స్వామి, అంబటి రఘురాం, నవీన్, భూపాల్ పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

రాయపోల్, నవంబర్ 11 : బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శనివారం దౌల్తాబాద్ మండలం ముబారాస్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గ్రామాలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలంటే కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు నర్రరాజేందర్, మాజీ సర్పంచ్ మోహన్‌రావు, ఎంపీటీపీ తిరుపతి, బీఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు వైకుంఠం, లక్ష్మణ్, శ్రీనివాస్, రవీందర్, రవి, దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్ : ముబారాస్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



మిరుదొడ్డిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీజేపీ నాయకుల అసత్య ప్రచారం

మిరుదొడ్డి, నవంబర్ 11 : అసైన్డ్ భూములు పోతాయని బీజేపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ మిరుదొడ్డి టౌన్ అధ్యక్షుడు ధర్మారం బాబు ఆరోపించారు. బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ అసైన్డ్ భూములకు పట్టాపాసు బుక్కులు అందిస్తారని తెలిపారు. దుబ్బాక ఉపఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి ఒక్క రూపాయి పని చేయకుండా ముఖం చాటేసి మళ్లీ ఇప్పుడు మోసపూరిత ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేయడంలో రఘునందన్‌రావు దిట్ట అని విమర్శించారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిరినేని వెంకటయ్య, గొట్టం రాధాకృష్ణ, సత్తు రాజిరెడ్డి, మార్గారి స్వామి, పంతకాని బాల్ నర్సింగారావు, గొట్టం యాదగిరి, వనం రాజయ్య, వనం యాదగిరి, ఎర్రొల్ల రాజయ్య, గొట్టం ఆంజనేయులు, కుర్మరి నర్సింహులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోలీసుల పాత్ర కీలకం



చేర్యాలలో సమీక్ష నిర్వహిస్తున్న సీపీ శ్వేత

చేర్యాల, నవంబర్ 11 : ఎన్నికల్లో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత సూచించారు. శనివారం చేర్యాల పోలీస్‌స్టేషన్‌ను సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డితో చేర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న క్రిటికల్, నార్మల్ పోలింగ్ కేంద్రాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సంరద్భం గా సీసీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్రీ అండ్ ఫేర్‌గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని తెలిపారు. సమావేశంలో ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి..

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 11 : శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత పోలీస్‌శాఖపై ఉందని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేత అన్నారు. శనివారం మద్దూరు పోలీస్‌స్టేషన్‌ను సీపీ సందర్శించి వివిధ అంశాలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేవిధంగా నడుచుకోవాలన్నారు. పోలీసులు శాంతిభద్రతలను కాపాడడంతోపాటు ఊరేగింపులు, సమావేశాలను క్రమబద్ధీకరించాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులు, అధికారులు కలిసి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వ్యక్తులను గుర్తించి శిక్షించాలన్నారు. కార్యక్రమంలో చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ రఘుపతిరెడ్డి, ఎస్సై షేక్ యూనూస్ అహ్మద్, ఏఎస్సైలు విజయ్‌కుమార్, జగదీశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను అడ్డుకుంటే చర్యలు తప్పవు

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా

దుబ్బాక, నవంబర్ 11 : ఎన్నికలకు ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ భూటియా హెచ్చరించారు. శనివారం దుబ్బాక పోలీస్‌స్టేసన్, లచ్చపేటలో ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్, చెల్లాపూర్‌లో క్రిటికల్ పోలింగ్ బూత్‌లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, రాత్రివేళలో వాహనాలు తనిఖీ చేసే సమయంలో టార్చ్‌లైట్ తప్పక ఉపయోగించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది అలసత్వం వహించొద్దన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆయన వెంట దుబ్బాక పోలీస నోడల్ అధికారి చంద్రశేఖర్, సీఐ కృష్ణ ఉన్నారు.



దుబ్బాక : లచ్చపేటలో ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్ పర్యవేక్షిస్తున్న భూటియా, నోడల్ అధికారి చంద్రశేఖర్, సీఐ కృష్ణ